మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 24 జూలై 2024 పేజీలు 8

# కేంద్ర బడ్జెట్‌లో మహబూబ్‌నగర్‌కు రిక్త హస్తం

## - పాలమూరు - రంగారెడ్డి జాతీయ హోదా హుళక్కే
## - ఊసేలేని సైనిక్ స్కూల్ ఏర్పాటు - బడ్జెట్‌పై భగ్గుమన్న ప్రతిపక్షాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజానికానికి తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. ముఖ్యంగా ఏపి తరహాలో విభజన చట్టం ద్వారా తెలంగాణ ప్రాంతానికి కూడా న్యాయపరంగా రావలసిన వాటా హక్కులు తెలంగాణకు దక్కకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర అసహనా నికి లోనైయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్

మిగతా 2లో

### దేశ అభివృద్ధికి పెద్దపీట వేసిన బడ్జెట్..



భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 48.21 లక్షల కోట్లతో ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగిం దని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ అన్నారు. గత పదేళ్ళలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానిం చారు. గ్రామాలలో అభివృద్ధి, మౌళిక వసతుల నిర్మాణానికి 2.66 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ - బెంగళూర్ కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం చాలా ఆనందంగా ఉందని బండారి శాంతి కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

*- బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్*

### 8 మంది బిజెపి ఎంపిలు ఉన్నా బడ్జెట్‌లో సున్నా..



కేంద్ర బడ్జెట్‌తో బిజెపి తెలంగాణ ప్రాంతాన్ని ఏవిధంగా నిర్లక్ష్యానికి గురిచేసిందో స్పష్ట మవుతుంది. కేవలం ఏపి, బిహార్ రాష్ట్రాలకే ప్రధాన్యత ఇచ్చి తెలంగాణకు మొండి చెయ్యి చూపింది. 8 మంది బిజెపి ఎంపిలను గెలిపించిన బడ్జెట్‌లో సున్నా అని ఆయన విమర్శించారు. కేవలం ప్రధాన మంత్రి కుర్చీ కాపాడుకోవడానికే అధికారంలోకి వచ్చారు. ఓట్ల కోసమే స్వార్ధ రాజకీయాలు చేస్తున్న బిజెపి కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

*- డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే జియంఆర్*

### కేంద్ర మంత్రులు రాజీనామ చేయాలి..



ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్నివర్గాల ప్రజలను నిరాశకు గురిచేసింది. ఈ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం ఊసే ఎత్తకపోవడం బట్టి చూస్తే బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంపై విషం కక్కినట్లు స్పష్టమైంది. తెలంగాణ ప్రాంతానికి బడ్జెట్‌లో మొండిచెయ్యి చూపడం వల్ల ఈ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తమ పదవులకు రాజీనామా చేయ్యాలి. ఎంపి డికె అరుణ కూడా కేంద్రం వైఖరిపై ప్రజల పక్షాన ఉండాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయా హోదా కల్పించక పోవడం విచారకరం.

*- టిఆర్‌యస్ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి*

# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ఉధృతి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న మహారాష్ట్ర కర్ణాటకలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆల్మట్టి ప్రాజెక్టు, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రాజెక్టుకు ముందుగానే పూర్తిస్థాయి నీటిమట్టంతో చేరుకున్నది. ఎగువ నుంచి 1,65,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 36 గేట్లు తెరిచి 1,22,359 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 29,433 క్యూసెక్కుల నీటిని, బీమా లిఫ్ట్ 1కు 1300 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 43, కుడి కాలువ ద్వారా 608 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 640 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7,759 నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 1,56,061 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# రుణమాఫీ ప్రక్రియ తీరును పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మంగళవారం రైతు రుణమాఫీ పథకం తీరును పర్యవేక్షించారు. మంగళవారం ఆమె మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి రుణమాఫీ ప్రక్రియను ఎలా చేస్తున్నారని బ్యాంకు సిబ్బందిని, వ్యవసాయ శాఖ సిబ్బందిని విచారించారు. రైతులకు ఏ విధంగా రుణమాఫీ ప్రక్రియ నిర్వహిస్తున్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నగదు ఏవిధంగా వారికి అందిస్తున్నారని పరిశీలించారు. అదేవిధంగా సకాలంలో పంట రుణాలు రెన్యువల్ జరుగుతున్నాయా? లేదా రైతులు ఏమైనా ఇబ్బందికి గురవుతున్నారా? అని బ్యాంక్ అధికారులను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రైతుల నుంచి వచ్చే గ్రీవెన్స్ ను ఏ విధంగా పరిశీలిస్తున్నారని జిల్లా కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రుణమాఫీ లబ్ధిదారులు ఎంతమంది అదేవిధంగా బ్యాంకు లోన్ వివరాలు ఎన్ని రెన్యువల్స్ జరిగాయి అనే విషయాలను ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కలెక్టర్‌కు వివరించారు. కాగా అక్కడికి వచ్చిన రుణ మాఫీ లబ్దిదారుల తో కలెక్టర్ మాట్లాడారు. కొంత మంది రైతుల స్టేటస్ ను రుణ మాఫీ పోర్టల్ లో ఆధార్ స్టేటస్ ద్వారా విచారణ చేసి వారికి నగదు ఏ దశలో వస్తుందని కూడా రైతులకు ఆమె వివరించారు. రైతులదరూ బ్యాంకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడానికి సహకరించాలని రైతులను ఆమె కోరారు. గ్రీవెన్స్ ఎప్పటకప్పుడు పూర్తి చేసి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని అందరిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా బ్యాంక్ ఎల్ డి ఎం విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్, ఏఈఓ శివ జ్యోతి, స్థానిక ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్, తహసిల్దార్, జయారములు ఎంపీడీవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలి

## - కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు మేజర్‌న్యూస్:** సీఎమ్మార్ డెలివరీ సకాలంలో నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సిఎంఆర్ డెలివరీపై రైస్‌మిల్లర్ లు,పౌర సరఫరాల అధికారులతో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావుతో కలిసి సమీక్షించారు. కలెక్టర్ విజయెందిరబోయి మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లందరికి ఐ.డి.ఓ.సి. మీటింగ్ హాల్లో వానాకాలం సీజన్ (ఖరీఫ్) 2023-24 లో 55 శాతం సీఎంఆర్ పూర్తి చేసినట్లు, యాసంగి(రబీ) సీజన్ కు సంబంధించి 25 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (ఎఫ్.సి.ఐ) మిగిలిన వాటిని రోజువారీగా, వారం వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి ఆగస్టు నెల 15వ తారీకు లోపల మిల్లర్ లు డెలివరీ చేయాలన్నారు.జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరపరాల మేనేజర్ డిఎం (సి.ఎస్), డిటి (ఎన్ఫోర్స్మెంట్స్) నిరంతర పర్యవేక్షణ జరిపి త్వరితగతిన సీఎంఆర్ టార్గెట్స్ పూర్తి చేయాలన్నారు. సిఎంఆర్ మొదలుపెట్టని రైస్ మిల్లర్లకు సీఎంఆర్ మొదలుపెట్టి త్వరగా ఎఫ్.సి.ఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నోస్టిక్ సెంటర్లు

# పి.సి.పి. యాక్ట్ 1994కు లోబడి పని చేయాలి

## - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ ఆసుపత్రులు, దయగ్నోస్టిక్ సెంటర్లు పి.సి.పి. యాక్ట్ 1994కు లోబడి పనిచేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలిపారు. మంగళ వారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలో కొత్తగా ఆసుపత్రులు, ఉన్న వాటికి రెన్యువల్ అనుమతులు మంజూరు చేసేందుకు జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధ్యక్షత వహించారు. కొత్తగా 3 ప్రైవేట్ ఆసుపత్రులు, 5 క్లినిక్ లు, మిగిలినవి రెన్యువల్ కు కలుపుకొని 23 దరఖాస్తులు, కొత్తగా ఆయుష్ క్లినిక్‌లో కొరకు (9) దరఖాస్తులు రాగా వాటిని నిబంధనల మేరకు సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ వివరిస్తూ గర్భస్థ శిశువు స్కానింగ్ చేయడానికి పి.సి.పి యాక్టు 1994 ను పాటించాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆసుపత్రుల ప్రతిపాదనలు తిరస్కరించి నిబంధనలకు లోబడి ఉన్న 15 ఆసుపత్రులకు కమిటీ ద్వారా ఆమోదం తెలిపారు. ఆయుష్ క్లినిక్ కు వచ్చిన 9 ప్రతిపాదనలకు కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డా. భాస్కర్ ప్రభాత్, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌కు రిక్త హస్తం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణంలో ఉన్న పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కలిపించాలని ఎప్పటి నుండో డిమాండ్ ఉంది. జాతీయ హెూదా దక్కితే ప్రాజెక్టుల నిర్మాణానికి అన్ని అడ్డంకులు తొలిగిపోయి నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉంటుంది. ఇందులో భాగంగానే నిధుల కెటాయింపు కూడా ప్రాధాన్యత క్రమంలో దక్కె అవకాశం ఉంది. కేంద్ర బడ్జెట్‌లో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా జరుగక పోవడంతో ఈప్రాంత ప్రజలు నిరాశకు గురైయ్యారు. గతంలో నారాయణపేట జిల్లాకు మంజూరైన సైనిక్ స్కూల్ గురించి అసలు ఊసే లేకపోవడం పేట వాసులను ఆశ్చర్యానికి గురిచేసింది. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికే మొండిచేయి చూపడంతో అందులో వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లా మరోసారి అన్యాయానికి గురి అయినట్లు పలువురు విమర్శిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ వల్ల రాష్ట్రానికి ఒరిగింది ఏమి లేదుఅని పాలమూరు జిల్లాకు మరోసారి అన్యాయం జరిగింది అని ప్రతిపక్ష నాయకులు బడ్జెట్‌పై భగ్గుమన్నారు. మహబూబ్‌నగర్ నుండి బిజెపి ఎంపిగా గెలుపొందిన డికె అరుణ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభివృద్ధి గురించి బడ్జెట్‌లో నోరు విప్పకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనం అని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు.

## గండి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలను ప్రకటించిన దేవాదాయ శాఖ

### - ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామ శివారులో గల గండి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలుగా పెంటారావు, మధుకర్ రావు, తిరుపతయ్య, బల్మూరి రవి గౌడ్, బందుల భాగ్యమ్మ, మూడావత్ తార్య, పానుగంటి లక్ష్మీ లను ఆలయ ధర్మకర్తలుగా ప్రకటిస్తూ మంగళవారం దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ కమిటీ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, దేవాదాయ శాఖ క మంత్రి కొండ సురేఖకు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి తమను ఆలయ కమిటీ ధర్మకర్తలుగా ప్రకటించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించిన “వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి” వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మంగళవారం నాడు పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ వేడుకలు ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని వారు తెలియజేశారు.

## టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడులలో గుట్కా ప్యాకెట్ల పట్టివేత



**మక్తల్ మేజర్ న్యూస్** పోలీస్ స్టేషన్ పరిధిలోని సామాన్ పల్లి గ్రామానికి చెందిన ఎరుమల్ నరేందర్ శెట్టి, జక్లేర్ గ్రామంలోని తన కిరాణా షాపులో ప్రభుత్వ నిషేధిత అంబర్, జార్ధ, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచారన్న నమ్మదగిన సమాచారంతో టాస్క్ ఫోర్స్ మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి 2,89,055/– రూపాయల విలువ గల గుట్కాల డంపును స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి పంచనామ అనంతరం నరేందర్ శెట్టి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచిన, రవాణా చేసిన, అమ్మిన అవ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్ఐ హెచ్చరించారు.

## వృక్షో రక్షిత రక్షిత : ఎస్సై వెంకటేశ్వర్లు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వన మహెూత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పోలీసులు, విలేకరులు కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ విష్ణు, రామకృష్ణ, శ్రీను, రవి, శ్రీరంగాపురం మండల విలేకరులు కిట్టు స్వామి, హరీష్ గౌడ్ వారి బృందం, రైతులు బాలస్వామి యువకులు మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామంలో పడకేసిన పారిశుద్ధం

### - పారిశుద్ధ్య లోపంపై అధికారుల స్పందన కరువు - జిల్లా కలెక్టర్ స్పందించాలని గ్రామస్తుల వేడుకోలు





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని నెట్టెంపాడు గ్రామంలో ఎటు చూసినా అభివృద్ధి అంతా అస్తవ్యస్తంగా మారింది. ముందే వర్షాకాలం కావడంతో డ్రైనేజీలోకి వెళ్లాల్సిన మురుగు నీరు మొత్తం రోడ్లపై పారుతున్నాయి. చర్యలు చేపట్టాల్సిన అధికారులు మాత్రం గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి ఏర్పడింది. దోమల బెడద ఎక్కువై ఏ ఇంట్లో చూసినా దోమలు స్వైర విహారం చేసి ప్రజలను కాటు వేస్తుండడంతో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర జ్వరాలతో డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. ప్రైవేటు దావఖానాలుకు పోయి లక్షల్లో ఖర్చులు పెడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గ మాత్రం గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టడం లేదు. డ్రైనేజీ లోపంతో మురికి నీరు నిండుకుండలా నిండుకొని రోడ్లపై పారుతున్నా పూడిక తీయకపోవడంతో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో కలుషితమయ్యే ప్రమాదం ఉందని తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఎస్సీ,బీసీ మరియు కోట్ల కాలనీలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి. మురికి వాసన కంపుతో దుర్వాసన వెదజల్లుతుందని దోమలు పుట్టగొడుగుల పుట్టుక వస్తున్నాయని దయచేసి ఇట్టి విషయం పైన అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. చేసేది లేక గ్రామ ప్రజలు సొంత ఖర్చులతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి ఎవరి వాళ్లే చల్లుకుంటున్నరు. అధికారులు గ్రామాన్ని సందర్శించకపోవడంతో పాటు ఇటు వైద్య బృందం కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తామే సొంత ఖర్చుతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి చల్లుకుంటున్నట్లు వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ గ్రామాన్ని సందర్శించి,సమస్యలు లేకుండా చుడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# బ్రైట్ పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మంగళవారం పట్టణ కేంద్రంలోని బ్రైట్ గ్రామర్ పాఠశాలలో షీ టీం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ మేఘనా రెడ్డి , కానిస్టేబుల్ రఘు విద్యార్థులకు షీ టీం నిర్వహణ విద్యార్థులకు ఉపయోగపడే విధానాల గురించి వివరించారు. మేఘనా రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బయట వ్యక్తులతో ఆకర్షణకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులను తరచూ పర్యవేక్షిస్తూ పాఠశాలలో కానీ ఆరుబయట ఎవరైనా అపరిచిత వ్యక్తులు విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన తక్షణమే తల్లిదండ్రులకు తెలియజేయాలి అన్నారు. విద్యార్థులు చరవానులను జ్ఞానాన్ని పొందడానికి వాడాలి అన్నారు. షీ టీం కానిస్టేబుల్ రఘు మాట్లాడుతూ, విద్యార్థులు నిర్భయంగా షీ టీం 8712659365 నంబర్కు లేదా డయల్ 100 కు తెలియజేయాలి అన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు విద్యార్థులు సక్రమమైన మార్గంలో నడుస్తూ మానసిక శారీరక ఆరోగ్యానికి విద్యార్థులు ధ్యానం మరియు యోగాసనాలను రోజువారి దినచర్యలో ప్రాక్టీస్ చేయాలి అన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు చరవానికి లింకు పంపిస్తే వాటిని ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయరాదని అన్నారు. సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ సమాచారానికి 1930 కు ఫిర్యాదు చేయాలి అన్నారు. కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఓం ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో జిల్లా జనరల్ ఆసుపత్రి

### - సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ప్రజా సంఘాల నాయకులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ కార్యాలయంలో తహశీల్దార్ మల్లిఖార్జున్ రావుకు మంగళ వారం రోజు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కన్వర్ గోవిందమ్మ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం మట్లాడుతూ..పేట జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్ రోజు 500 నుండి 600 వరకు అవుట్ పేషెంట్స్ వచ్చిపోతుంటారని 250 బెడ్స్ తో కూడుకున్న హాస్పిటల్లో కేవలం ఐదారు మంది డాక్టర్లతోనే నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారందరూ కూడా బడుగు బలహీన వర్గాలని ఆర్తికంగా చితికి పోయినవారేనని వారికి సరైన వైద్య సాయం అందించాలేని దుస్థితి అన్నారు. హాస్పిటల్‌లో ప్రజా సంఘాల నాయకులు బృందం అధ్వర్యములో మంగళ వారం రోజు సర్వే నిర్వహించారు. 37 రకాల మందులు మాత్రమే ప్రభుత్వం సరఫరా చేస్తుందని మిగిలిన 10 నుండి 15 మందులు బయట మెడికల్ కు రాయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు 100 పడకల చిన్నపిల్లల ఆసుపత్రిలో ఒక్క చిన్నపిల్లల డాక్టర్ లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. చిన్నపిల్లల ఆస్పత్రిలో డ్రైనేజీ వ్యవస్థ చెడిపోవడం వలన అక్కడున్న పేషెంట్స్ కు పేషెంట్స్ బంధువులకు మురుగునీటి దుర్వాసన తో ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి .హాస్పిటల్ లో అపరిశుభ్రత వలన ఎలుకలు దోమలు వస్తున్నాయని తెలిపారు. ఎక్రే ,మిషన్ ఆక్సిజన్ ప్లాంటు చెడిపోయి నెలరోజులు గడుస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. 100 పడకల ఏరియా హాస్పిటల్ నుంచీ 250 జిల్లా జనరల్ హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయడం తప్ప ఆ స్థాయిలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య అధికారి స్పందించి సత్వరమైన చర్యలు చేపట్టాలని నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలోని తాసిల్దార్ మల్లికార్జున రావుకు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ వెంకటప్ప మహిళా సంఘం జిల్లా నాయకులు సమీనా, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, కనకప్ప, శ్రీనివాస్ ,నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ప్రాణాలకు ముప్పుగా ఉన్న మురుగు కాలువ మరమ్మత్తులు చేపట్టండి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** దళిత ప్రాణాలకు ముప్పుగా ఉన్నటువంటి మురుగు కాలువ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా మంగళవారం రోజు తెలకపల్లి మండల కేంద్రంలోని వివిధ కాలని లో ఉన్నటువంటి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది ఇందులో ప్రధానంగా దళితుల ఇండ్ల మధ్యలో ఉన్న మురుగు కాలువ గత అనేక సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోక వచ్చే మురుగు నీటితో అనేక రకాల రోగాల బారిన పడుతూ అనేక అవస్థలు పడుతున్నటువంటి దళితుల ప్రధాన సమస్యలు ఆదుకోవడంలో ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు రకరకాల స్కీముల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నటువంటి పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మాత్రం నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం విచారించ దగ్గ విషయం అన్నారు వర్షాకాలం వస్తే ఈ మురుగుకు తోడు వర్షాలు పడుతున్న దళిత కాలనీ ప్రజలు చికెన్ గునియా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి ఇతర విష జ్వరాలకు గురై ఆస్పత్రుల పాలవుతూ లక్షలు ఖర్చు పెట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి దీర్ఘకాలంగా ఉన్నటువంటి మురుగు కాలువ సమస్యను పరిష్కరించి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాస్ లక్ష్మణ్ కొంగరి కాశన్న భాస్కర్ కాలని వాసులు ముద్దవోని రాములు దాసరి కర్ణాకర్ చిట్టెమ్మ తుమ్మ స్వామి మన్నెమ్మ శివ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తుల స్వీకరణ



**వంగూరు మేజర్‌న్యూస్:** రైతు బీమా పథకానికి అర్హులైన రైతుల నుంచి వ్యవసాయ శాఖ దరఖాస్తులను స్వీకరిస్తుందని ఏవో తానూజా మంగళవారం తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోనివారు ఆగస్టు ఐదవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూన్ 28 తేదీ వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు అర్హులని వ్యవసాయ శాఖ ఉత్తర్వుల్లో తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాలు గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం లేదా డిజిటల్ సంతకం గల డీఎస్ పేపర్ ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లను జత చేసి సంబంధిత ఏఈఓలకు అందజేయాలన్నారు.

## రవీంద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో మహనీయుల జయంతి



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** నవాబుపేట కేంద్రంలో రవీంద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్‌లో జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేసిన వారిలో వీరు కూడా ఉన్నారని కొనియాడారు .అలాంటి మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి రాజు నరసింహ మాడేమోని శివ ప్రకాష్ సంతోష్ భాను రవి శివ మహేష్ రాజు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి

### - కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపించిందని కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు మండ్ల దేవన్న నాయుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 -25లో తెలంగాణకు ప్రత్యేకంగా నిధుల కేటాయింపులేమీ జరగలేదని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రాన్ని పూర్తి విస్మరించారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ రాజకీయ ప్రేరేపితమైందని ప్రజల కోసం పెట్టింది కాదని విమర్శలు గుప్పించారు. ఎన్డీఏ కూటమిలో కీలకమైన పార్టీలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. బీహార్‌కు ఆర్థిక సహాయం, ఏపీకి ఆర్థిక సాయం, రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావడానికి నిధులు కేటాయించి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు.

## కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ నూతన అధ్యక్షుడిగా ఎస్.విక్రమ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా నర్సింగ్ కాలేజీ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ నూతన అధ్యక్షుడిగా ఎస్. విక్రమ్ ఎన్నికయ్యారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా, రూప్నీ, జిల్లా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ అధ్యక్షులు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాకిటి రమేష్‌లు మంగళవారం అధ్యక్షుడు విక్రమ్, ఉపాధ్యక్షురాలు కవితలను శాలువ తో ఘనంగా సన్మానించారు.

## కుక్క కాటు ప్రమాదలపై ప్రజలకు అవగాహన



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి విధి కుక్కల కాటు నుండి ప్రమాదాలను నివారించడానికి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మంగళవారం పురపాలక సంఘం కమిషనర్ శశిధర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు అవగాహనా కల్పించారు. కుక్క పిల్లల దగ్గరకు వెళ్లకుండా మన పిల్లలను చూసుకోవాలని తెలిపోయారు.కుక్కలు దగ్గరగా ఉన్నప్పుడు వేగంగా నడవకూడదు. అలా చేస్తే అవి వెంటపడి కరిచే ప్రమాదం ఉందన్నారు. కుక్కకాటుకు గురైన వెంటనే రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలను తల్లితో సమానంగా చూసుకోవాలి - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. చెట్లు లేకపోతే భవిష్యత్తులో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మొక్కలు నాటారు. చెట్లు ఉంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి చేసిన వాళ్లమవుతామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని సూచించారు. నాటిన మొక్కలను తల్లితో సమానంగా కాపాడుకోవాలని సూచించారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్‌బిడిఎస్‌పి కృష్ణ కిషోర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, కౌన్సిలర్లు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మని, సిసిఎస్‌సిఐ రవి పాల్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, జిల్లా ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, వనపర్తి లారీ అసోసియేషన్, ఆటో అసోసియేషన్, అనూస్ కాలేజీ, మైనార్టీ గురుకుల కాలేజీ వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నారం గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతులకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వై ఎఫ్ ఏ -కె వి కె చే సమీకృత పోషకాల నిర్వహణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వై ఎఫ్ ఏ -కె వి కె చే వ్యవసాయ విస్తరణ నిపుణురాలు డా. జి.భవాని సమగ్ర పోషకాల నిర్వహణ విధానాల భావన మరియు ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువులు మరియు వర్మీకంపోస్ట్ యొక్క ప్రాముఖ్యత మరియు వినియోగం గురించి కూడా ఆమె మాట్లాడారు. ఇందులో భాగంగా రైతు స్థాయిలో వర్మికస్పోస్ట్ ఉత్పత్తిని చేపట్టాలని ఆమె రైతులను ప్రోత్సహించారు.అనంతరం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులను నేరుగా శాస్త్రవేత్తలతో దూరదర్శిని ద్వారా ప్రత్తి పంటలు ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ పై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఉధృతి గమనించిన వెంటనే రైతులు ఫిప్రోనిల్ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి మరియు వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తి పంటలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు నీటిని తీసివేయాలి లేనిచో పత్తి పంట ఎర్రబడి ఎదుగుదల తగ్గిపోతుంది. వివిధ పంటలలో రైతుల అడిగిన ప్రశ్నలను శాస్త్రవేత్తలు నివృత్త పరిచారు. చెన్నారం గ్రామంలోని రైతువేదికలో ఈ కార్యక్రమంలో ఏ డి ఏ చంద్రశేఖర్,ఏ ఓ టేక్ వెంకటేష్, ఏం ఏ ఓ అనిల్ కుమార్,ఏ ఈ ఓ ఫిరోజ్, కేవీకే శాస్త్రవేత్త భవాని వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నాడం జరిగింది.

## అధిక వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. మున్సిపాలిటీలలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించి పారిశుద్ధ చర్యలు చేపట్టాలని, ఎత్తైన ప్రాంతాల నుంచి లోతట్టుకు వచ్చే వర్షపు నీటిని మురికి కాలువలలోకి మళ్లించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ఇళ్ల స్థలాల కొరకై కేటాయించిన భూమిని వెంటనే పేదలకు పంపిణీ చేయాలి : సిపిఎం పార్టీ



**వంగూరు మేజర్ న్యూస్ :** ఇళ్ల స్థలాల కొరకై కేటాయించిన రెండు ఎకరాల భూమిని దేవుని తండా పేదలకు వెంటనే పంపిణీ చేయాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాండవాసులతో కలిసి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రంగాపూర్ దేవుని తండాలో ఇళ్ల స్థలాల కొరకై1993 లో గత ప్రభుత్వం రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. ఇట్టి భూమిలో పేదలకు ఇప్పటివరకు ప్రభుత్వాలు మారిన ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అందులోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి తండావాసులు లక్ష్మణ్ నాయక్ సురేందర్ పులియా భారతి తిరుపతి మెగావత్ లక్ష్మణ్ కేతావత్ చంపి పాల్గొన్నారు.

THE COURT OF THE MACT CUM III ADDL.DISTRICT JUDGE: AT MAHABUBNAGAR
O.P. NO. 145 OF 2022
Between:
Smt. R. Parvathamma & others ...Petitioners.
AND
Md. Shalimiya & others ...Respondents.
**NOTICE**
To
1. Md. Shalimiya S/o Md. Sardarmiya, aged about major, Occ: Driver of DCM bearing No.TS06UD-5895, R/o H.No.9-116/4, Tangapur village of Achampet mandal, Nagerkurnool Dist.
Take notice that the above O.P., field for compensation U/s: 166 of M.V. Act, 1988 against the respondent No.1 to 3 and it is posted on 31-07-2024 for your appearance in person or through an advocate in case failed to appear before this Hon'ble Court on 31-07-2024 at 10:30 A.M., otherwise the petition will be decided ex-parte.
"BY RDER OF THE COURT"
**K. Sreenivas Reddy, Advocate, Mahbubnagar. Cell No. 9848314535**

**Notice to Respondent No: 10**
IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE: AT MAHABUBNAGAR
I.A.No: 1428 of 2022
In
Un.Reg.A.S.No. of 2024
Between:
Dudekula Chand pasha ...Petitioner/Appellant
And
Smt. Karanam Tarabai & others ...Respondents/Respondents
To,
**10. Sandhya D/o Vithal Rao, Aged About: 24 years, Occ: House hold, R/o: H.No.6-249/9, Srinivasa Colony, Yenugonda, Mahabubnagar**
Whereas the above named petitioner has filed petition against you and others to condone delay of 62 days in filing appeal suit aggrieved by the decree and judgment passed by the Hon'ble Junior Civil Judge, Pargi in O.S.No.83 of 2009, dated 21-11- 2019.
You here by noticed to appear in the above Hon'ble court in person or by a pleader on the **07-08-2024 at 10.30 AM** to answer the petition, failing which the petition will be disposed as per law.
(By the order of the court)
Date: 23-07-2024
**C. RAJENDER KUMAR ADVOCATE "GORA CHAMBER OF LAW" Mahabubnagar Cell No. 9396311345**

IN THE COURT OF THE IV ADDL JUNIOR CIVIL JUDGEE AT MAHABUBNAGAR
OS No 353 OF 2022
Between:
Balannagari Laxmamma and another ...Plaintiffs
And
Sanjannagari Kavitha and others ...Defendants
TO
**D4-TO WHOM SO EVER IT MAY CONCERN**
Please take notice that the above named the Plaintiffs filed a suit to declare the legal heirs of Late Balannagari Venkat Reddy S/o Late Balannagari Bal Reddy, R/o HNO 1-3-85, Rajendranagar, Mahabubnagar Town and same it is posted on 8-8-2024 for appearance, if any person(s) got any objections in the above case, they are required to appear either in person or by an advocate to answer in the case proceedings on 8-8- 2024 at 10-30am before the Hon,ble IV ADDL JUNIOR CIVIL JUDGE, AT Mahabubnagar, failing which the matter will be heard and decided ex-parte.
"BY ORDER OF THE COURT"
**B.PARAMESH GOUD BCom, LL,B. ADVOCATE H.NO 289 MIG-1, HOUSING BOARD COLONY, MAHABUBNAGAR. Cell: 9885046304, 8555093439**

## ఘనంగా బోనాల పండుగ



**గండీడ్ మేజర్ న్యూస్:** బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జంగం రెడ్డిపల్లి,సల్కర్ పేట్, పగిద్యాల, రంగారెడ్డిపల్లి గ్రామాలలో బోనాల పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ప్రతి ఇంటికి ఒక బోనం చొప్పున మహిళలు గ్రామస్తులంతా ఒకచోట కలిసి ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. జంగం రెడ్డిపల్లి గ్రామంలో బోనాల పండుగ కార్యక్రమానికి మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి పాల్గొని గ్రామంలో యువకులు పండుగలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు యువత ముందుకు రావాలని,ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని సూచించారు.

## కరాటేలో బంగారు పథకం సాధించిన సన్ సైన్ స్కూల్ విద్యార్థిని



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్:** హైదర్ బాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో మొదటి జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు .ఈ పోటీలో కరాటే కుమాటే విభాగంలో నారాయణ పేట స్థానిక సన్ సైన్ ప్రవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్రవంతి మడివల్ బంగారు పథకం కైవసం చేసుకుంది. ఈ పథకంతో పాటు బ్రౌన్ బెల్ట్ 1 పస్ట్ తెలుసుకొని బ్లాక్ బెల్ట్ పొందడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి. అభిలాష్ రెడ్డి ప్రిన్సిపాల్ సాధన , కరెక్ట్ మాస్టర్ అశోక్ మడివల్, విద్యార్థిని స్రవంతికి ట్రోఫీ, మెడల్ మరియు శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోరింటాకు పండగ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని స్వామి శాంతానంద సభా మండపంలో శక్తిపీఠం గోరింటాకు కార్యక్రమము మంగళవారము సాయంత్రం నిర్వహించడం జరిగింది. ఇట్టి గోరింటాకు పండగకు శక్తి పీఠం మహిళా కమిటీ సభ్యులు, గోరింటాకు పండగ కార్యక్రమానికి మాతృ మూర్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీమాత్రే నమః నామ సంకీర్తన తో గోరింటాకు పెట్టుకుని, తదనంతరం శక్తి పీఠం అధిష్ఠాన దేవత శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించి తీర్థం ప్రసాదములు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మహిళా మూర్తులందరికి శక్తి పీఠం అమ్మవారి ప్రసాదంగా పసుపు, కుంకుమ, తాంబూలం సమర్పించడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకులు కొల్లి నర్సింహులును పరామర్శించిన దుశ్యంత్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి నర్సింలు తండ్రి కొల్లి పెంటయ్య ఇటీవల మరణించడంతో మంగళవారం రోజు మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి కొల్లి నర్సింహులు స్వగృహానికి చేరుకుని అతని తండ్రి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య జహీర్ అక్తర్ యువత అద్యక్షుడు రాజశేఖర్ పోమాల లింగం ముదిరాజ్ కోట్ల రాజేష్ వాసు యాదవ్ శ్రీహరి నవాజ్ రెడ్డి అంబదాస్ నాయక్ తులసి రాం నాయక్ బంక ఆంజనేయులు శివ కుమార్ బంక వెంకటయ్య భాస్కర్ నాయక్ రమేష్ గౌడ్ పుట్టి ఆంజనేయులు యాదయ్య రవిందర్ రెడ్డి భూపాల్ రెడ్డి అమ్మాపూర్ నర్సింహులు దేవని ఆనంద్ నీలకంఠ నర్సింహులు తదితరులు ఉన్నారు.

## గది నిండా నీరు చేరడంతో బయటనే పాఠాలు చెప్పిన అంగన్వాడీ టీచర్






**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో అంగన్వాడీ భవనం కట్టిన పదహారేళ్ళకే శిథిలావస్థకు చేరుకుంది.గత వారం రోజుల పాటు కురుస్తున్న వర్షాలకు గది సీలింగ్ నుండి బొట్టు బొట్టు నీరు కారుతూ గది నిండా నీరు చేరడంతో ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్న అంగన్వాడీ టీచర్ విద్యార్థులకు బయటనే పాఠాలు చెప్పిన సందర్భం సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం అంగన్వాడీ భవనాలు నిర్మించారు.కానీ కాంట్రాక్టర్లు కక్కుర్తి పడి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా నాణ్యత లేని ఇసుకను, నాణ్యత లేని సిమెంట్ ను వాడడం వల్ల ఈ స్థితికి వచ్చిందని అంచనా ప్రకారం సంబంధించిన ఇంజినీర్, అధికారులు సూచించిన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అధిక లాభాలు పొందాలనే దురుద్దేశంతో తూతూమంత్రంగా భవనం కట్టడం ద్వారా అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరుకుంది అని గ్రామానికి చెందిన నాయకులు కొందరు ఆరోపణలు చేశారు.ఆ భవనంలో చిన్నారులు ఉంటే ఎప్పటికైనా జరగరాని సంఘటన జరిగితే బాధ్యులెవరు అని ఈ విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా కట్టిన కాంట్రాక్టర్ పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే భవనానికి మరమ్మతులు చేసేందుకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

## గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించిన శిక్షణ కలెక్టర్ గరీమా నూరుల్లా



**మక్తల్ మేజర్ న్యూస్ :** మంగళవారం రోజు శిక్షణ కలెక్టరు గరీమా నూరుల్లా ఐఏఎస్ మక్తల్ మండలం ను సందర్శించినారు మండలంలో అమలవుతున్న పథకముల గురించి యంపీడీవో, యంపీఓలతో చర్చించినారు అనంతరం మక్తల్ మండల పరిధిలోని టేకులపల్లి , జక్లేర్, గుడిగండ్ల గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి,మొక్కలు నాటడం జరిగింది. అనంతరం గుడిగండ్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యమును గురించి డాక్టర్ తో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యంపీడీవో గోవిందరావు, యంపీఓ రహమతుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భవసార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



**మక్తల్ మేజర్ న్యూస్ :** భావాసర్ సమాజ్ తరపున నలభై నాల్గవ వ ఆషాడ వనమోత్సవ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భవసార్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతనె మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య పాల్గొన్నారు ఈ బోనాల పండుగకి భావాసర్ సమాజ్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి శ్రీ భవాని మాత దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మక్తల్ భావాసర్ క్షత్రియ సమాజ్ ప్రెసిడెంట్ బొడికె సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడం మాసంలో పౌర్ణమి మొదటి మంగళవారం రోజు ఘనంగా నిర్వహిస్తామని ఈ శోభాయాత్ర లో భాగంగా భవాని మాత విగ్రహానికి ప్రత్యేక పూజ చేసి మక్తల్ పుర విధుల గుండా శోభయాత్ర శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాల నుండి భావసర్ క్షత్రియ సమాజ్ ఆషాడ మాసంలో భవానీ మాతలకు ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బావసార్ క్షత్రియ సమాజ్ సెక్రటరీ రంగ్ధల్ జీవన్ రావు,కోశాధికారి నౌలే ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ గా క్షీరసాగర్, నారాయణరావు బోడికే శివాజీ రావు, జాయింట్ సెక్రెటరీగా పట్కే శోభన్ బాబు,సులకే నరసింహారావు,యువ పరిషత్ బోడికే అంబదాస్ రావు,నీంకర్ శ్రీనివాసరావు, మహేంద్ర కార్ రాజేష్ బోడికే,దామోదర్ మహేంద్ర కార్,అక్షయ్ బోడికే రాహుల్,చౌద్రి రాము,మహిళా కమిటీ ప్రెసిడెంట్ నౌలే రంజన, వైస్ ప్రెసిడెంట్ గా మహేంద్ర కార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.సి లో ఘనంగా జరిగిన ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో పేట, కోసిగి డిపోకు సంబంధించి జూన్ నెలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఆర్టీవో జి మెగా గాంధీ హాజరైనారు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్టీవో మేడం గారు సంస్థలో మహాలక్ష్మి స్కీం అములు జరిగిన తర్వాత సంస్థకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగినందున మీరు పురుష ప్రయాణికులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరినారు డియం మాట్లాడుతూ లక్షే లక్ష్యం లో పొందు పరచిన సర్వీస్ టార్గెట్ లను సాధించాలని కోరారు. తర్వాత ఆర్టిఓ చేత ప్రగతి చక్రం అవార్డులు లక్షే లక్ష్యంలో భాగంగా జరిగిన ఆట పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ప్రధానం మరియు లక్ష్య లక్ష్యంలో భాగంగా ఏప్రిల్ మే జూన్ నెలలలో టార్గెట్ క్యాష్ తెచ్చిన డ్రైవర్ కండక్టర్లకు క్యాష్ అవార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చంద్రనాయక్ ఏం.ఎఫ్, శ్రీశైలమ్మ టీ ఐ 2 ట్రాఫిక్ సిబ్బంది మెకానికల్ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేసినారు జరిగింది.

## రుణమాఫీ ఫిర్యాదుల స్వీకరణకై సహాయక కేంద్రాలు : జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్



**లింగాల, మేజర్ న్యూస్ :** రైతు రుణమాఫీపై రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి అదేవిధంగా ఫిర్యాదులు స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం లింగాల లోని రైతు వేదిక ఏర్పాటు చేసిన రుణమాఫీ సహాయక కేంద్రాన్ని పరిశీలించి సంబంధిత వ్యవసాయ అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించి రుణమాఫీ వివరాలను పరిశీలించారు. లక్ష లోపల రుణమాఫీ అయిన రైతులకు మళ్ళీ రుణాలను మంజూరు చేయాలని సూచించారు. లక్ష రూపాయల లోపు రుణమాఫీ ఉండి మాఫీ కానీ రైతుల వివరాల జిల్లా కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.అంతకు ముందు అంబటిపల్లి గ్రామాన్ని సందర్శించి ఒక లక్ష లోపు రుణమాఫీ అయిన లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులెవరు ఆందోళన చెందవద్దని అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. ప్రస్తుతం మొదటి దశలో ఒక లక్ష లోపు ఋణ మాఫీ అయ్యిందని వెల్లడించారు. రుణమాఫీ కి సంబంధించి ఏవైనా రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే రుణమాఫీ సహాయక కేంద్రంలో సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి,సిఈఓ పాండు, వ్యవసాయ విస్తరణ అధికారి, శివనందు తదితరులు పాల్గొన్నారు.

## 16 వ వార్డులో మురుగు కాలువను అండర్ డ్రైనేజ్‌గా నిర్మించాలి

### - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శివ వర్మ



**కొల్లాపూర్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో గల 16 వార్డులో సిపిఎం పార్టీ బృందం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా బీ శివ వర్మ మాట్లాడుతూ ఈ వార్డులో గల ప్రధాన మురుగు కాలువ వలన మరీ ముఖ్యంగా వర్షాకాలం కావడంతో విష పురుగులు, దోమల బెడదతో ప్రజలకు డెంగ్యూ ,మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని వారు అన్నారు.కాబట్టి ఈ ప్రధాన మురుగు కాలువను అండర్ డ్రైనేజ్ నిర్మించాలని అదేవిధంగా కాలువ పొడవునా పిచ్చి మొక్కలను తొలగించాలని పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా మంచినీటి సరఫరా,బ్లీచింగ్ పౌడర్,దోమలకు ఫాగ్ స్ప్రే చేయాలని వారి సందర్భంగా అన్నారు. సిపిఎం పార్టీ బృందం నాయకులు కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ, జిల్లా కమిటీ సభ్యులు ఎం దశరథం, కొల్లాపూర్ టౌన్ శాఖ కార్యదర్శి ఎండి సలీం, మండల నాయకులు తారా సింగ్, జల్లాపురం సురేందర్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న కొండ ప్రశాంత్ రెడ్డి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ దేవరకద్ర మండల కేంద్రంలోని బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లి దేవాలయాన్ని దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొ0డ ప్రశాంత్ రెడ్డి బిజెపి ముఖ్య కార్యకర్తలతో పోచమ్మ అమ్మవారీని దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, ఓబిసి కార్యవర్గ సభ్యుడు దేవన్నసాగర్, కొండా వెంకటేశ్వర్ రెడ్డి, హెూటల్ అంజి, మహేశ్వర్ రెడ్డి, చంటి, శ్రీను, రాజు, అరుణ్, హనుమన్న, కొండనాగిరెడ్డి, బతుక అంజి, నరహరి, టీ ఎం వెంకటేష్, దొడ్ల శ్రీనివాస్ రెడ్డి, అరవింద్, తిమ్మన్న, భీమన్న, రాంబాతు,ెకపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్




**అచ్చంపేట అర్బన్ మేజర్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని వివిధ కళాశాలలో విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ ఆద్వర్యంలో సర్వే నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపకారవేతనాలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థులకు సమయానికి బస్సులు నడిపే విధంగా ఆర్టీసి ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు కొత్త ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదు ఎస్ఎఫ్ఐ లక్ష్యం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకు వెళ్తుందని అన్నారు అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కళాశాలల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది కళాశాల అధ్యక్ష కార్యదర్శులుగా పలువురుని ఎన్నుకోవడం జరిగింది విద్యార్థుల సమస్యల సాధనకై అలుపెరుగని పోరాటాలు చేసిన విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐలో చేరండి అని పిలుపునిచ్చారు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండీ సుల్తాన్ ఎస్ఎఫ్ఐ అచ్చంపేట టౌన్ నాయకులు అఖిల్ ఉదయ్ కిరణ్ చరణ్ రజనీకాంత్ రేఖ అమృత తదితరులు పాల్గొన్నారు.

## 80 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

### - ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు



**చారకొండ, మేజర్‌న్యూస్:** వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలో 80 వేల మొక్కలు నాటడమే లక్ష్యంమని ఎంపీడీవో హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీ స్థలంలో మంగళవారం వన మహెూత్సవ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. అలాగే ఇంటి ముందు పరిసరాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వన మహెూత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మండలంలో మొత్తం 85 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యం పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు 83 వేల మొక్కలు నాటడం జరిగిందని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్ తదితరులు ఉన్నారు.

## సిసి కుంటలో బోనమెత్తిన పల్లెలు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** ఆషాడ మాసంలో పోచమ్మ దేవతకు బోనాల పండుగను మంగళవారం మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఉంద్యాల, మద్దూరు, అల్లిపూర్, దమ గ్నాపూర్ తదితర గ్రామాల్లో పోచమ్మ బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు.కొత్త మట్టికుండకు పసుపు కుంకుమ తో పాటు వేపకొమ్మలతో అలంకరించిన బోనాన్ని మహిళలు చిన్నారులు తలపై ఉంచుకొని ఊరేగింపు గా పోచమ్మ గ్రామ దేవత ఆలయం చుట్టూ బోనంతో భక్తులు ప్రదక్షణ చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పోచమ్మ బోనాల పండుగను ఆయా గ్రామాల ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.

# సమస్యల వలయంలో రాజీవ్‌నగర్ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

## - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని మూడో వార్డులో భాగమైన సాయిరాం టాకీస్ వెనకాల ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలలోనీ సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం సిపిఎం బృందం పర్యటించింది. పేదల నిర్మించుకున్న రాజీవ్ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు, రోడ్డు నిర్మాణాలు, చేపట్టాలని కాలనీలో గల ముళ్ళ పొదలు, ముళ్ళ కంపాలను, సంబంధిత అధికారులు అధికారులు వెంటనే తొలగించే విధంగా చూడాలని, కాలనీవాసులు వర్షాకాలం అయినందున పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పాములు బెడద ఎక్కువ అయిందని,మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రధాన రహదారి నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు నేతల దృష్టికి తెచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్, మండల కార్యదర్శి మల్లేష్ లు మాట్లాడుతూ రాజీవ్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సమస్యలపై సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మీ సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని, కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఏబిసిడిఈ ఎఫ్‌బ్లాక్‌లలో లెట్రిన్ సౌకర్యం ఉన్న వాటికి డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ 152 ఇండ్లకు ఒకటే బోరు ఉండటం వలన ఇబ్బంది పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. డబల్ బెడ్ రూమ్ కాలనీలలో ఏబిసిడిఇఎఫ్ బ్లాకులలో లెట్రిన్సు ఉన్న వాటికి కనెక్షన్ ఇవ్వకపోవడంతో మహిళలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదేవిధంగా స్తంభాలకు లైట్లు లేక, బీటీ రోడ్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీగా ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టాలు ఉన్న పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 152 ఇండ్లకు ఒకటే బోరు ఉండడం వలన మంచినీళ్లకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. రాజీవ్ నగర్ కాలనీలో పెట్రోల్ బంకు మెయిన్ రోడ్డు నుంచి కాలనీకి బీటీ రోడ్డు వేయాలని కాలనీవాసులు సిపిఎం బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కాలనీలో ఉచిత విద్యను ప్రారంభించారని, కాలనీ అభివృద్ధి బాధ్యతలు తానే స్వయంగా చేపట్టనున్నట్లు రాజీవ్ నగర్ కాలనీని వెలుగు జిలుగుల రాజీవ్ నగర్ కాలనీగా ఏర్పాటు చేస్తామని అన్నారని, ఎన్నికలు గడిచి రెండు నెలలు కావస్తున్న నేటికీ రాజీవ్ నగర్ కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, కాబట్టి ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈనెల 29వ తారీకు నాడు ఆర్డిఓ ఆఫీస్ ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల,కాలనీవాసులు పెంటమ్మ, కాశమ్మ, కలమ్మ, సురేష్ ,ఆరిఫ్, రాజీవ్ నగర్ కాలనీలో యువకులు నాని, బి సాయి కుమార్, వి ప్రసాద్, ఎండి గౌస్, ఎండి ఇమ్రాన్, ఎం అనిల్ కాలనీలోని మహిళలు లక్ష్మీదేవి అలివేల నూర్జహాన్ మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ శివకాంత్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకాంత్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు గ్రామాలలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు సీజన్లో దోమల నుంచి కలుషిత ఆహారం తినడం వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించారు. డెంగ్యూ జ్వరం వచ్చినప్పుడు తీవ్రమైన జ్వరం తలనొప్పి కంటినొప్పి చర్మంపై దద్దుర్లు పండ్ల నుండి రక్తం కారడం ఇటువంటి లక్షణాలు ఉంటాయని బాధ్యతలు వాటిపై వాటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. అనాఫిలస్ అనే దోమ మలేరియా జ్వరము ఒకరి నుంచి ఒకరికి త్యాగం పనిచేస్తుంది మలేరియా జ్వరం వచ్చినప్పుడు చలితో కూడిన జ్వరం అలసట ఉంటాయి కావున ఇటువంటి లక్షణాలు ఉన్న వాళ్ళని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి తగిన పరీక్షలు చేయించమని షాప్ కి ఆదేశాలు ఇచ్చారు అలాగే వ్యాధులు వచ్చిన తర్వాత కన్నా రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. నివారణ చర్యలో భాగంగా ప్రతిరోజు ప్రతి ఆశ గ్రామాల్లో ప్రతిరోజు 50 ఇండ్లు డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి శుక్రవారం గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు ప్రతి ఇంటిలోని పరిసరాలని పరీక్షించి నిల్వ ఉన్న నీటిని పరీక్షించి వాటిలో ఏవైనా దోమల యొక్క లార్వా ఉన్నాయెడల నీటిని పారవేసి కొత్త నీటిని పట్టుకునేలా అవగాహన కల్పించాలని వారు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడినంత టెస్టులు మరియు మందులు అందుబాటులో ఉన్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ డాక్టర్లు హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు



**లింగాల,మేజర్ న్యూస్ :** ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని లీడ్ డిస్టిక్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని కొత్త కుంటపల్లి గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన ఉండాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా ఆర్థిక వ్యవహారాలను కొనసాగించాలని ఆయన కోరారు. బ్యాంకు లో అందించే సేవింగ్స్ రుణ సదుపాయాలను భీమా పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని సూచించారు.పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సెల్ఫోన్ వాడకంపై అవగాహన లేని వ్యక్తుల బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును సైబర్ నెరగాళ్లు దోచుకుంటున్నారని తెలిపారు. ఆధార్ ఫోన్ నెంబర్, ఓటిపిలను చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా నష్టాన్ని నివారించవచ్చునని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత పెంచుటకు సైబర్ నేరాల నిరోధానికి ప్రతి గ్రామంలో నెలకు ఒకసారి ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సంస్థల్లో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ అమ్ముడ్స్ మెన్ ద్వారా పరిష్కారం పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్ సి సి జనార్ధన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఎండి మన్సూర్,రూపేష్, తాజా మాజీ సర్పంచ్ పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజీవ్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు సీజనల్ వాదులపై కళాజాత బృదం చేత అవగాహన సదస్సు



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార సంబంధిత శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథ్యం కళాకారులచే మంగళవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో మాదకద్రవ్యాలను సీజనల్ వ్యాధులను పరిసరాల పరిశుభ్రతపై కళాకారులు ఆటపాటలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ముఖ్యంగా యువత మందు మాదకద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలు వంటి వాటిని వాడి యువత చెడిపోతున్నారని వాటికి దూరంగా ఉండి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని తెలపడం జరిగింది అదేవిధంగా సీజనల్ వ్యాధులు శోకకుండా కళాకారుల పాటించి జాగ్రత్తలు పాటించి పరిసరాలను అనునిత్యము పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగతంగా శుభ్రతను పాటించాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీ లపై కూడా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాకారులు భాస్కర్ జల్లి కృష్ణ శివ నాగులు నరేందరు శివయ్య సికిందర్ పార్వతమ్మ రేణుకలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని 23 వ వార్డులో ముద్దం గుల నరసింహ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి నరసింహ మృతదేహంపై పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం మృతుని కుటుం బానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం :ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 19వ వార్డుకు చెందిన మహమ్మద్ గున్న మంగళవారం మరణించాడు. ఈ విషయాన్ని కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారికి సమాచారం ఇవ్వగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, టిపిసిసి కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, చీర్ల గోపికృష్ణ, తిరుపతి నాయక్, అందరు కలిసి మరణించిన మహమ్మద్ గున్న మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం : మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో డొక్కా చంద్రయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు, కుటుంబ సభ్యులకు 3వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ రవిగౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు పాండురంగా రెడ్డి, మహేందర్, బాల్ జంగయ్య, బాలమైసయ్య, మౌనిక మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, శ్రీహరి, సుల్తాన్, బీరయ్య, వెంకటయ్య, నరసింహ, కృష్ణ,రమేష్,బాలస్వామి, ప్రభాకర్, చిన్న ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన ఈ యాప చెట్టు పెద్ద లక్ష్మమ్మ (63) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన యాప చెట్టు పెద్ద లక్ష్మమ్మ మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా భర్త యాప చెట్టు ఆశన్నకు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న నాయకులు వెంకటయ్య మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కొంకలి వెంకటేష్ శివాలు దావీద్ తెలుగు బాలయ్య శ్రీరాములు శివుడు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## బదిలీపై వెళ్లిన కార్యదర్శికి ఘనంగా సన్మానం



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు చేపట్టిన ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ద్వారా పంచాయతీ గ్రామ కార్యదర్శి నర్మద తీగలపల్లి గ్రామంలో పని చేస్తూ వేరే గ్రామానికి బదిలీగా వెళుతున్న సందర్భంగా ఆ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచులు జంగయ్య, బాలకృష్ణయ్య, వార్డు సభ్యులు కలిసి గ్రామ కార్యదర్శిని శాలువలతో ఘనంగా సన్మానించారు. అదే గ్రామంలో గత నాలుగు సంవత్స రాలుగా కార్యదర్శి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు చెన్నయ్య, నరేందర్ ,శ్రీనివాసులు, బాలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్,గ్రామపంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య అర్చక జోగులాంబ గద్వాలజిల్లా అధ్యక్షులుగా చక్రవర్తి ఆచారి

### - నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మన తెలంగాణ న్యూస్ అలంపూర్ ఐజ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ పట్టణానికి చెందిన ఉత్తనూరు శ్రీ ధన్వాంతరి వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకుడు చక్రవర్తి ఆచారికు. జోగులాంబ గద్వాల జిల్లా అర్చక సమైక్య అధ్యక్షునిగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర జిల్లా అర్చక సమైక్య అధ్యక్షుడు వాసు దేవ శర్మ అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ నిరంతరం దైవిక కార్యక్రమాలు కాకుండా స్వచ్ఛంద కార్యక్రమాలలో కూడా పాల్గొని మారుమూల పల్లెలు పురాతన దేవాలయంలో ధూప దీప నైవేద్యం గావించబడిన అర్చకులను వెలికి తీసి గత ప్రభుత్వంలో ధూప దీప నైవేద్యం లో భాగంగా అర్చకులుగా నియమించి కనీస వేతనం వచ్చేటట్లు ఎంతో కృషి చేసినటువంటి చక్రవర్తి ఆచారిని అలాగే ప్రభుత్వం ధూపదీప నైవేద్యంలో భాగంగా అర్చకులను ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జీతంతో పాటు పేస్కేలు ప్రభుత్వ పథకాలలో భాగస్వాములు చేస్తూ డబల్ బెడ్ రూమ్ లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు అనంతరం జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రాన్ని అ%శీ%ధించి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్న వజ్జుల ప్రసాద్ శర్మ వనపర్తి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ శర్మ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వివిధ గ్రామాల అర్చకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) పర్యావరణానికి అంకితమైన 8వ బాబుల్ ఎకో ఫిల్మ్ ఫెస్టివల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో కలిసి మంగళవారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్టీఆర్ ఫిల్మ్ క్లబ్, ఎకో క్లబ్, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ మరియు బాబుల్ ఫిల్మ్స్ సొసైటీ, హైదరాబాద్ వారు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెప్టెన్ డా. ఎం. విజయ్ కుమార్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, జరుగుతున్న సామాజిక అంశాల పట్ల వినూత్న ఆలోచన విధానంతో వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే నేపథ్యంతో మా కళాశాలలో ఎన్టీఆర్ ఫిల్మ్ క్లబ్ ఏర్పాటు చేశాం దీని ద్వారా మా విద్యార్థినిలు ఎన్నో షార్ట్ ఫిల్ములు చేశారు. మేమంతా పర్యావరణంపై పాంప్లేట్స్, అవేర్నెస్ క్యాంపెయిన్, ఫీల్డ్ లోకి వెళ్లడం వంటి కార్యక్రమాలతో పర్యావరణ పరిరక్షణపై మా ప్రయత్నం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో అంతర్జాతీయ బెస్ట్ షార్ట్ ఫిలిం లను ప్రదర్శించడం జరిగింది వీటిని విద్యార్థులు అధిక సంఖ్యలో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ డైరెక్టర్స్ డానియల్ లిర్, జూలియన్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్, ఎన్టీఆర్ ఫిల్మ్ క్లబ్ కన్వీనర్ డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## కరెంటు, రోడ్డు, మంచినీటి సమస్యనులను పరిష్కరించండి : సిపిఎం జిల్లా నాయకులు డి ఈశ్వర్



**పెంట్లవెల్లి, మేజర్‌న్యూస్:** పెంట్లవెల్లి మండల పరిధిలో గోపాలపురం గ్రామంలో సిపిఎం పార్టీ బృందం కాలనీలను తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేయడం జరిగింది. అనంతరం గోపాలపురం గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణలతకి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సిపిఎం పార్టీ జిల్లా నాయకులు డి ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో మూడు నాలుగో వార్డ్ లో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని సరిపడా స్తంభాలు కూడా లేవని రాత్రిపూట వీధిలైట్లు వెలగడం లేదని అన్నారు. గ్రామం మధ్యలో ఉన్న ఆర్అండ్‌బి రోడ్డు చాలా దారుణంగా ఉంది. అట్లాగే మంచినీటి ట్యాంకు కడగడం లేదని బ్లీచింగ్ పౌడర్ వేసి కడగాలని అట్లాగే బాత్రూంలో నుంచి వచ్చేటువంటి నీరు లీకేజీ అయ్యి మంచినీటి పైపుల ద్వారా వచ్చేటువంటి నీరు కలుషితం అవుతుంది అన్నారు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తూ ఉందని దీని వలన దోమలు వృద్ధి చెంది రోగాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఉపాధి పెండింగ్ కూలి డబ్బులు చెల్లించాలని అన్నారు. ఊరు చివరగా దూరంగా ఉండాల్సినటువంటి డంపింగ్ యార్డ్ ప్రజల మధ్య ఇండ్లకు దగ్గరగా ఉంటూ ఈ డంపింగ్ యార్డ్ వలన తీవ్రమైనటువంటి ఇబ్బందులు వాసన భరించలేనటువంటి వాసన వస్తుంది అని ఈ డంపింగ్ యార్డ్ వలన దోమలు పొగ ఇండ్లను చుట్టేస్తుందని తక్షణమే ఇక్కడి నుంచి డంపింగ్ యార్డ్ ఊరికి చివరగా దూరంగా ఏర్పాటు చేయాలని అన్నారు మట్టి మిద్దెలు ఉన్నటువంటి వారికి తక్షణమే ఇంటి నిర్మాణం కోసం కొత్త ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు హనుమంతు, శ్రీనివాసులు సుధాకర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మంగళవారం నాడు పండగా వేడుకల సందర్భంగా మొదటగా కురువా.యాదవులు మహిళలు తమ ఇంటి నుండి బుట్టలతో అంబాలను తీసుకొచ్చి అమ్మవారికి తీపి నైవేద్యంగా అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదక్షణలు.చేసి సమర్పించారు బోనాల పండుగ వేడుకల్లో భాగంగా దేవరకద్ర. ఎస్సై నాగనా .భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకున్నారు. బోనాలు వేడుకల్లో దేవరకద్ర గ్రామ ప్రజలు పెద్దలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ నైపుణ్యంతో ఆదాయం పెరుగుతుంది : జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి బాబురావు



**పాలమూరు మేజర్‌న్యూస్:** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే ఆదాయం కూడా పెరుగుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి బాబురావు అన్నారు. జన శిక్షణ సంస్థన్ డైరెక్టర్ ఎన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పీ ఎం విశ్వకర్మ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ లో ని ఆ సంస్థ కార్యాలయంలో బార్బర్లకు ఏర్పాటుచేసిన నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. బార్బర్ వృత్తి చేసుకునే వారిని నాయీ బ్రాహ్మణ, విశ్వకర్మ అని అని కూడా అంటారని తెలిపారు. జిల్లాలో వేలాది కుటుంబాలు బార్బర్ వృత్తిపై ఆధారపడ్డాయన్నారు. వృత్తిని వృత్తి నిమెరుగు పర్చుకునేందుకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. వృత్తిలో మెలకువ లు నేర్చుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్, 15 వేలు టూల్ కిట్స్, లక్ష రూపాయలు ఋణ సదుపాయం ఇచ్చి ప్రోత్సాహం అందించడం అభినందనీయమన్నారు. యువతకు జనశిక్షణ సంస్థ అందిస్తున్న సేవలు అభినందినీయమని కొనియాడారు. ఎస్బిఐ లీడ్ బ్యాంకు మేనేజర్ కే.భాస్కర్ మాట్లాడుతూ పీఎం విశ్వ కర్మ కార్యక్రమం ద్వారా యువతకు వృత్తిలో నైపుణ్యం పెంచేందుకు 18 రకాల శిక్షణ తో పాటు ఆర్థిక సహాయం అందించడం వల్ల యువతకు చేయూతనిచ్చినట్లు అవుతుందని, ఉపాధి పొందడమే గాక నలుగురికి ఉపాధి కల్పించేలా చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో మాస్టారు అశోక్, జన శిక్షణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మాన సమ్మేళనం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గతంలో పని చేసినటువంటి ఉపాధ్యాయులు బి.సృజన యన్.రాంగోపాల్ కి గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యల్.పల్లవి, మాజీ సర్పంచ్ కళావతి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు చంద్రకళ, ఆశా కార్యకర్త సుజాత, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడు ఆత్మహత్య





**అయిజ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని లో భరత్ నగర్ కాలనీ లో (కొట్టం కాలేజీ దగ్గర) నివాసం ఉంటున్న కాకే పరమేష్ వయసు (52) గత కొంత కాలంగా అప్పులు ఆర్థిక పరిస్థితి క్షీనిచడం తో మనస్థాపనికి గురై నిన్న రాత్రి అందరు నిద్రస్తుండగా రాత్రి 12:30సమయంలో చీరతో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడికి భార్య ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. ఇంటి యజమాని ఆత్మహత్య చేసుకోవడం తో భార్య పిల్లలు శోకసముద్రం లో మునిగారు. ఇంతటి పరిస్థితి రావడానికి కారణం అర్థిక సమస్యలు. చేనేత కార్మికులు రెక్కడితే కాని డొక్కాడని పరిస్థితి ఎన్ని ప్రభుత్వాలు మారిన చేనేత కార్మికులకు మాత్రం చిన్న చూపే చూస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హయంలో చేనేత కార్మికులకు నెలకు 3000/- చొప్పున ఆసరా పింఛన్ మాదిరిగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఆ పెన్షన్ కాస్త రెండు నెలలకే పరిమితం అయిపోయింది. ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో. చేనేత కార్మికులకు ఉన్న ఆసరా పెన్షన్ ఎత్తివేయడం జరిగింది దీంతో చేనేత కార్మికులు దిక్కుతోచని పరిస్థితి లో ఉండిపోయారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఇకపై ఇలాంటి పరిస్థితి జరక్కుండా ఉండాలి అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల గోస విని చేనేత కార్మికులకు ఆదుకోవాలని కార్మికులు కోరుకుంటున్నారు. ఆత్మహత్య చేసిన స్నేహితులు 1994 - 95 10వ తరగతి బ్యాచ్ కుటుంబ సభ్యులకు 25 వేల నగదును ఆర్థిక సహాయం అందించారు.

## భూతగాధలపై కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నూరు గ్రామంలో పానగల్లు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి వెంకటరెడ్డి భూమి కొనుగోలు చేయగా గ్రామానికి చెందిన నారాయణ గౌడ్ భూమిలేదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితుడు సింగిరెడ్డి వెంకట్రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి సింగిరెడ్డి వెంకటరెడ్డి దాదాపు గత నెల రోజుల క్రితం మున్నూరు గ్రామానికి చెందిన శ్రీధర్ గౌడ్ నుండి ఏడెకరాల 23 గుంటల భూమిని కొనుగోలు చేసి ఫెన్సింగ్ చేసి మామిడి మొక్కలను పెంచుతున్నాడు అక్కడ ఎద్దులవెంకటయ్యను వాచ్మెన్ గా ఉంచాడు 15 రోజుల క్రితం నారాయణ గౌడ్ వాచ్మెన్ ను పొలంలోనికి వెళ్ళనీయకుండా అడ్డుకున్నాడు ఈ విషయం యజమాని వెంకట్ రెడ్డికి వాచ్మెన్ తెలిపాడు ఈరోజు మంగళవారం మధ్యాహ్నం గేటు ముందు ముండ్ల కంపవేసి భూమి లేదు ఏమీ లేదని వాచ్మెన్ వెంకటయ్యను ఇబ్బందులకు గురి చేయడంతో భూమి యజమాని వెంకట్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ అడిషనల్ సెక్రటరీ వెంకన్న నాయక్‌ని కలిసిన మాజీ జెడ్పిటిసి



**కొల్లాపూర్ మేజర్ న్యూస్, :** హైద్రాబాదులోని మాసప్ ట్యాంక్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాల సొసైటీ అడిషనల్ సెక్రటరీగా నూతనంగా నీయమాకమై వచ్చిన వెంకన్న నాయక్‌కి వారి కార్యాలయ చాంబర్‌లో ఈ రోజు కొల్లాపూర్ మాజీ %భుజ% మూడావత్ హన్మంతు నాయక్ గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ గోపి నాయక్ ,కేతావత్ శంకర్ నాయక్ లు కలిసి బొక్కే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. విన్నవిస్తు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలో మరియు ఇంటర్ డిగ్రీ కళాశాలలో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుకోవడానికి అదనంగా సీట్లు పెంచి అందరికీ అవకాశం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే పాఠశాలలలో, కళాశాలలో దరఖాస్తులుచేసుకున్నప్రతి ఒక్కరికీ సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. కావున అందరికీ సీట్లు వస్తాయని హామి ఇచ్చారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు నరేష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఊక చెట్టు వాగు పై వంతెన కింద నిర్మించిన చెక్ డ్యాం లో సాగునీరు నిలిచిపోయి మంచినీటి బోరు బావులు కలుషితమై కావడంతోపాటు సమీపంలోని కాలనీవాసులు నీటినిల్వ కారణంగా దోమలు ఉత్పన్నమై అనారోగ్యాల పాలవుతున్నారు. దీని దృష్టిలో ఉంచుకొని చెక్ డ్యామ్ సమస్యను పరిష్కరిస్తానని పలు సందర్భాల్లో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో చెక్ డ్యామ్ నీటి తరలింపు సమస్యను పరిష్కారం చూపాలని ఆదేశించడంతో మంగళవారం పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి ,అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమూద్ ఆధ్వర్యంలో ఊక చెట్టు వాగులో నిర్మించిన చెక్ డ్యాం ను పరిశీలించారు. మూడు రోజులలో చెక్ డ్యామ్ లోని నీటిని కిందికి పంపేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్నారని, ప్రజలకు ఇబ్బంది కలవకుండా చెక్ డ్యాం సమస్యను పరిష్కారం చూపుతామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎస్ ప్రతాపరెడ్డి వజీర్ బాబు గంజి బాలరాజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ జి ప్రతాప్. మాజీ కోఆప్షన్ జహంగీర్ నాయకులు జి.పిలోగు. కే గుండన్న. ఎస్ జయరాజ్. ఎస్ మలగార్ చాకలి అశోక్. మేస్త్రి రవి శ్రవణ్ సోలమాన్ సాగర్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్, బాల గంగాధర తిలక్ చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించి జయంతి వేడుకలను మఖ్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ చౌరస్తాలో సూర్య ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు చంద్రశేఖర్, ఆజాద్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సత్యనారాయణ, కుర్మయ్య, వంశీ, పాపిరెడ్డి, నవీన్, నాని, కరణ్, రవి, మధు, వంశీ పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న మట్టిమిద్దెల్లో నివాసం సురక్షితం కాదు : ఎస్సై జగన్మోహన్



**లింగాల,మేజర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న మట్టిమిద్దెల్లో నివసించడం సురక్షితం కాదని ఎస్సై జగన్మోహన్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కొత్తకుంటపల్లి గ్రామంలో సలేశ్వరం అదేవిధంగా బ్రహ్మం అనే వారు మట్టిమిద్దెల్లో నివసిస్తున్నారు. అధిక వర్షం రావడం వలన అవి కూలిపోయే అవకాశం ఉందని కాబట్టి కొన్ని రోజులు పాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సలహా ఇచ్చారు. గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న ముసురుతో వర్షాలకు కూలిపోయే దశలో ఉన్న మట్టిమిద్దెలతో ప్రమాద పొంచి ఉందని అన్నారు. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకొని సురక్షితంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు గౌడ్ తదితరులున్నారు.

## సి.యం.ఆర్ ధాన్యాన్ని నిర్ణీత గడువులో అప్పగించాలి - అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన సి.యం.ఆర్ ధాన్యాన్ని నిర్ణీత గడువులో అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో జిల్లాలోని మిలర్లతో ధాన్యం అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లు వారీగా ఇవ్వాల్సిన ధాన్యం, 2023-24 సంవత్సరంలో అప్పగించాల్సిన ధాన్యం పై మిల్లు వారీగా యజమానితో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత గడువులోగా ధాన్యం అప్పగించాలని అందుకు మిల్లు సామర్థ్యం మేరకు ఆడించి ధాన్యం అప్పగించాలని సూచించారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్.సి. ఐ నిబంధనల ప్రకారం ధాన్యం నాణ్యత ఉండాలని లేనిపక్షంలో ధాన్యం నిరాకరించడం జరుగుతుందన్నారు. అందువల్ల నాణ్యమైన ధాన్యాన్ని సిద్ధం చేసి ఎఫ్.సి.ఐకి అప్పగించాల్సిందిగా ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ నుండి అకౌంటెంట్ బాలు నాయక్, జిల్లాలోని రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన




**కోస్గి మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్లో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు మంగళవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలారాజు, సమీనా మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930, 108, 100, 112లకు ఫోన్‌చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల రాజ్, సమీనా, చెన్నయ్య, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేపడుతున్న గ్రామపంచాయతీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుకల రోడ్డు, బస్టాండ్ నుంచి చాకలి పల్లి వైపు వెళ్లే రోడ్డుకు, గ్రామపంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టారు ఆర్ అండ్ బి రోడ్డు నుండి గోపాలపేట గ్రామ లోపలికి వెళ్లే రోడ్డు గుంతలు పడి నీరు నిలువ ఉండి రోడ్డు అధ్వానంగా తయారైంది ఈ రోడ్డునుంటే మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారి అయితే గత వారం రోజుల క్రితం రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి గ్రామాన్ని పర్యటించినప్పుడు రోడ్డు గుంతలు పడి అద్వానంగా మారిందని ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించడంతో మంగళవారం సాయంత్రం రోడ్డుకు గ్రామపంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టారు జెసిపి తో రోడ్డు చదును చేసి దస్టుతో గుంతలు పడిన చోట డస్ట్ పోసి చదును చేశారు బస్టాండ్ నుండిచాకలి పల్లి వైపు వెళ్లే రోడ్డు ను గుంతలు పూడ్చి చదును చేశారు.

## ఉపాధ్యాయుల బదిలీ సన్మాన కార్యక్రమం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు పని చేసిన ఉపాధ్యాయులు బదిలీపరంగా మరొక పాఠశాలకు వెళ్లినందుకు కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు శివశంకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభించారు . ఈ స్కూల్ నుంచి చంద్రయ్య, తిమ్మప్ప, శ్వేత మేడం ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు మోహన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డిని శాలువా, పూలదండలతో సన్మానించి కేక్ కట్ చేసి స్కూలుకు కొత్తగా వచ్చిన ఆంజనేయులు, నాగరాజ్ ఉపాధ్యాయులకు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. వెంకటాపూర్ గ్రామ ప్రజలు స్కూల్ విద్యార్థులకు టీచర్లు మంచి బోధన చేసి పై తరగతులకు పంపినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు అంగన్వాడి టీచర్లు గ్రామ నాయకులు కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు,మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్మయ్య ,ఆర్ఎంపీ డాక్టర్ సురేష్, బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు ధర్మన్న ,రామస్వామి చంద్రమ్మ, భాగ్యమ్మ, విద్యార్థులు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొల్లూరు గ్రామంలో టీబీ నిర్ధారణ పరీక్షలు

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,నివారణ అధికారి డాక్టర్ ఎండీ రఫీక్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరేశ్ చంద్ర ఆధ్వర్యంలో కొల్లూరు ఆరోగ్య ఉప కేంద్రం లో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేటందుకు ఆక్టీవ్ కేస్ ఫైండింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ తులసి రామ్ నాయక్ మాజీ సర్పంచ్ సౌభాగ్య రఘ పంచాయతీ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు. క్యాంపులో భాగంగా మొత్తం120 అనుమానితులకు ఎక్స్రే తీయడం మరియు 21 మంది అనుమానితులకు కళ్ళే పరీక్ష చేశారు. క్యాంపులో భాగంగా వైద్య సిబ్బంది సూపర్వైజర్,శ్రీనివాసులు,హెల్త్ అసిస్టెంట్ శరభలింగం,సూపర్వైజర్ బాలరాజ్, ఎస్ టీ ఎల్ ఎస్ రాజు, ఎస్ టి ఎస్ రాకేష్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, కారోబర్ వాహబ్ ,పుష్ప స్థానిక ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు అనిత, మంజుల,యాదమ్మ కొల్లూరు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
బుధవారం
24 జూలై 2024

## వార్డులలోని సమస్యలు పరిష్కరిస్తాం - కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వార్డులలో నిలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. మంగళవారం 17వ వార్డులో కౌన్సిలర్ షేక్ ఏజాస్ తో కలిసి వార్డులో పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు కమిషనర్, కౌన్సిలర్ దృష్టికి తీసుకొచ్చారు, వెంటనే నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, అదేవిధంగా వర్షాకాల నేపథ్యంలో కాలనీలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో పాటు శిథిలావస్థలో ఉన్న మట్టిమిద్దెలను తొలగించాలని కాలనీవాసులు కోరారు, కాలనీలో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు, వారి వెంట నాయకులు సయ్యద్ మసూద్, కాలనీ యువకులు చోటు, షారుఖ్, సలీం, ముబీన్, తదితరులు ఉన్నారు.

## పేట డిపో పరిధిలో ఖాళీ స్థలాలకు పక్కా స్టాల్స్‌కి ఆక్షన్ టెండర్లు

**నారాయణపేట మేజర్‌న్యూస్:** పేటడిపో పరిధిలో ఖాళీ స్థలాలలో అలాగే పక్కా స్టాల్స్‌లో వ్యాపారం నిర్వహించుటకు ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించనట్లు డిపో మేనేజర్ లక్ష్మి సుధా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోస్గి, మక్తల్ బస్ స్టేషన్లలో ఆక్షన్ టెండర్ల కొరకు దరఖాస్తులు ఈ నెల 23 నుండి 31 వరకు టెండర్ ఫారములు నారాయణపేట డిపోలో తీసు కొని పాల్గొనలని. అలాగే మ్యానువల్ టెండర్లలో పాల్గొనడానికి ఈ నెల 23 నుండి ఆగస్టు 5 వరకు టెండర్ ఫారములు నారాయణపేట డిపోలో తీసుకొని టెండర్లలో పాల్గొనగలని అన్నారు. ఇట్టి అవకాశమును నారాయణపేట డిపో పరిధిలోగల వారందరూ వినియోగించుకోగలరని కొరారు.

## నేడు జిల్లాకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి రాక

### - మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా అధ్యక్షతన ఎన్ వి ఆర్ గ్రాండ్ బంక్విట్ హాల్, రాయిగడ్డ లో నిర్వహించే జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సమావేశానికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పా రెడ్డి ముఖ్యఅతిథిగా, బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ హాజరుకానున్నారని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న రాజకీయ తీర్మానాలపై విపులంగా చర్చ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని కావున ఈ సమావేశానికి మహిళా మోర్చా మండలజిల్లా పదాధికారులు ,రాష్ట్ర బాధ్యతలు కలిగిన వారు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## బాధితుల అండగా సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉండే బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధు సూదన్ రెడ్డి తెలిపా రు. మంగళవారం దమగ్నా పూర్ లోని తన స్వగృహంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.మండలంలోని మద్దూరుకు చెందిన ముగ్గురు, బందర్ పల్లికి చెందిన ఒకరికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలన్న, బాల వర్ధన్, దామోదర్ ,జంగం రవి పాల్గొన్నారు.

## మహిళను ఇబ్బంది పెట్టిన కేసులో ఒక వ్యక్తి రిమాండ్

**లింగాల,మేజర్ న్యూస్:** మహిళను ఇబ్బందికి గురి చేసిన కేసులో ఒక వ్యక్తికి మంగళవారం రిమాండ్ తరలించినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. మండల పరిధిలోని కొత్తగుంటపల్లికి చెందిన ఏదుల రాముడు అనే వ్యక్తి ఒక మహిళను ఇబ్బంది గురి చేశాడని అతనిపై లింగాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. దానికి సంబంధించి అతను కోర్టుకు హాజరు కాకపోవ డంతో అతని మీద అచ్చంపేట జడ్జి నాన్ బెయిల్ బుల్ వారంటూ జారీ చేయగా మంగళవారం అట్టి వ్యక్తిని అరెస్టు చేసి జడ్జి ముందు హాజరు పరచగా అతనికి 15 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## తెలంగాణపై వివక్ష, పక్షపాత వైఖరి తేటతెల్లమైంది - ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్ష పక్షపాత వైఖరి అర్థమైందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ తెలంగాణ పట్ల ప్రధానమంత్రి కి ఉన్న పక్షపాత వైఖరి ఈ బడ్జెట్ తో తేటతెలమైందని, తెలంగాణ కు ఒక్క ప్రాజెక్టుకు కూడా చేయూత ఇవ్వలేదని, గతంలో మోడీ వైఖరి చూసినామని తెలంగాణ విషయంలో తల్లిని చంపి బిడ్డను తీసిండ్రు అని ఎన్నోసార్లు వెటకారంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, తెలంగాణ విద్యార్థుల, యువకుల బలిదానాన్ని అపహాస్యం చేసిన చరిత్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దని ఆయన మండిపడ్డారు. ఆయన మనసులో ఏ విషం పెట్టుకున్నారో లేదా నింపుకొన్నారో కానీ మూడవ టర్ములో అధికారంలోకి వచ్చి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ ఒక్క తెలంగాణ ప్రాజెక్టుకు చేయూతనివ్వలేదని, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదని, తెలంగాణకు విద్యాసంస్థలను ఒక్కటి కూడా ఇవ్వలేదని, పారిశ్రామిక క్యారీడర్ ను ఇవ్వలేదని పూర్తిగా బడ్జెట్లో మొండి చేయి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రంలో కేవలం ముగ్గురిని ఎంపీలుగా గెలిపిస్తే మరి ఎనిమిది మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణ ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ఆయన బిజెపి నాయకులను ప్రశ్నించారు. మేమే తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యమ్యయమని అంటూ జబ్బలు దర్చుకుంటున్న బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీఎం ముందు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ముందు మీ నోర్లు పడిపోయాయని ఆయన ప్రశ్నించారు.

## వన మహోత్సవం మొక్కలు నాటి ఆన్లైన్‌లో నమోదు చేయాలి - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** లక్ష్యం మేరకు వన మహోత్సవం మొక్కలు నాటి ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వన మహోత్సవం కార్యక్రమం పురోగతి పై వెబ్ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల 39 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇందులో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 10 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించగా ఇరిగేషన్ శాఖకు 2 లక్షల మొక్కలు, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ ద్వారా మిగిలిన మొక్కలునాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ తప్ప మిగిలిన శాఖలు పెద్దగా లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలు నాటేందుకు వాతావరణం బాగా అనుకూలంగా ఉన్నందున వెంటనే స్థలాలు గుర్తించి పెద్దమొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటికి ఇచ్చే మొక్కలు పళ్ళ మొక్కలు అయి ఉండాలని పంచాయతీరాజ్ శాఖ అధికారిని ఆదేశించారు.మొక్కలు నాటి ఆన్లైన్ లో నమోదు చేయాలని ఇదే అంశం పై శుక్రవారం సమావేశం ఉంటుందని ఎప్పటిలోగా మొక్కలు నాటి పూర్తి నివేదికతో రావాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓ లు తదితరులు వెబ్ ఎక్స్ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం - జిల్లా బీఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కొరకు పనిచేస్తామని చెప్పిన కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కి పేద ప్రజలను పట్టించుకోవడం లేదని జిల్లా బీఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని నమ్మించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక వారి ఊసేత్తకుండా కాలయాపన చేస్తుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను గుర్తించి ప్రతిపాదన పంపాలని ఆయన అన్నారు. త్వరగా లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను నిర్మించాలని, వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు పెంచుతామని చెప్పిన పెన్షన్ వెంటనే అందజేయాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అబద్ధ హామీలతో గద్దెనెక్కిందని, ప్రభుత్వానికి పేదలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని, వాళ్ళు కేవలం ఇచ్చిన గ్యారెంటీలను తూతూ మంత్రంగా అమలు చేయడం తప్పా 6 గ్యారంటీలను అమలు చేయడం లేదన్నారు. ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు ,పెంచుతామన్న పెన్షన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఔషధ మొక్కలను భవిష్యత్ తరాలకు అందించాలి -రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో అకాడమీ ఆడి టోరియంలో వృక్షశాస్త్ర విభాగం అధ్వర్యంలో ఔషధ మొక్కలపై ఒకరోజు వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డా మధు మాట్లాడుతూ ,ప్రాచీన కాలంలో మన పూర్వీకులు ఏదైనా జబ్బుకు గురైతే ఆకుపసురు మందులు పోసి నయం చేసేవాళ్లని, ఔషధ మొక్కలను సంరక్షించి భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త ప్రొఫెసర్ కే శైలజ ఉస్మానియా వారు మాట్లాడుతూ ప్రతి మొక్కలు ఔషధ గుణాలు ఉన్నాయని, రణపాల ఆకును దగ్గుకు నయం కోసం వాడతారని, ఔషధ మొక్కలలో ఆల్కలాయిడ్స్ ఉంటాయని, వేప, కానుగ,జామ చెట్లు లో కూడా ఔషధ గుణాలు ఉన్నాయని, అంతరించిపోతున్న ఔషధ మొక్కలను సంరక్షించి భవిష్యత్తు తరాలకు విత్తన బ్యాంకుల ద్వారా అందించాలని అన్నారు. అనంతరం కార్యక్రమానికి పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, కన్వీనర్ డాక్టర్ పుష్పలత, అధ్యాపకులు డాక్టర్ బృందాదేవి, డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ రాణమ్మ, స్కాలర్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్య న్యూస్‌కు స్పందించిన ఎంఈఓ





**ఐజ మేజర్ న్యూస్ :** ప్రవేట్ పాఠశాలల్లో వసతులు కరువు అనే శీర్షికకు స్పందించిన ఎంఈఓ నరసింహులు అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్లో సరిగా వసతుల్లేవని మండల స్థాయి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఒక శీర్షికను సూర్య పత్రికలో వచ్చిన వార్తకి స్పందించిన మండల విద్యాధికారి నరసింహులు మంగళవారం శ్రీ చైతన్య పాఠశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు ఈ విషయమై పాఠశాల యాజమాన్యాన్ని పాఠ్యపుస్తకాలు, విద్యార్థులకు బాత్రూం,వాష్ రూమ్, ప్రార్థన మరియు ఆట స్థలాల విషయమై ఆరా తీశారు అలాగే అనుమతి పత్రాలను కూడా పరిశీలించారు. వీటన్నిటి విషయాలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు మూడు రోజుల వివరణ ఇవ్వాలని యాజమాన్యానికి నోటీసు జారీ చేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456